# అడల్ట్స్ ఓన్లీ కథ A



# నమ్మకం

ఎ.నాగరాజు

రాత్రి ఒంటిగంటయింది. 'సెకండ్ షో' సినిమా చూసి, యింటికి చేరాడు ప్రభాకర్. ఆరు నెలల నుండి భార్య పుట్టింటిలో ఉంది. అందుచేత ఒక్కడే యింట్లో ఉంటున్నాడు.

ఈవేళ కొత్త సినిమా రిలీజయితే చూసొచ్చాడు. తలుపు తెరిచి లోపలికి అడుగు పెట్టాడు. అంతలో హఠాత్తుగా ''రక్షించండి, రక్షించండి'' అంటూ అతన్ని నెట్టుకుని లోపలికొచ్చింది ఒక అమ్మాయి.

వెంటనే తలుపు కూడా తనే మూసేసి ''ఆపదలో ఉన్నాను కాపాడండి'' అంటూ, ఆయాసంతో రొప్పుకుంటూ తలుపుకి చేరబడి పోయింది.


అనుకోకుండా జరిగిన సంఘటనకి ప్రభాకర్ నిశ్చేష్టుడై కొంతసేపు అలాగే ఉండి, తరువాత తేరుకుని, ఆమెను చూశాడు.

సుమారు పాతికేళ్ళుంటాయి. అందంగా ఉంది. జుట్టు చెదిరి, ముఖాన చెమటలు పట్టి, కళ్ళలో భయంతో కూడిన ఆందోళన కనబడుతోంది. బాగా అలసిపోయి ఉన్నందున నోట మాట రావడం లేదు.

ప్రభాకర్ లోపలికి వెళ్ళి ఒక గ్లాసుతో మంచినీళ్ళు తెచ్చి యిచ్చాడు. ఆమె అందుకుని ఆత్రంగా త్రాగింది. గ్లాసు తిరిగి తీసుకుంటూ ''మీకేం భయం లేదు. అలా కూర్చోండి'' అని సోఫా చూపించాడు. ఆమె మారుమాటాడకుండా వెళ్ళి కూర్చుంది.

తనూ వెళ్ళి ఆమె కెదురుగా ఒక కుర్చీలో కూర్చొని - అనునయంగా ''ఇప్పుడు చెప్పండి! మీరెవరు? మీకొచ్చిన ఆపదేంటి?'' అని అడిగాడు ప్రభాకర్.

ఆమె ధైర్యం కూడగట్టుకుని, చెప్పసాగింది. ''మాది విజయవాడ. మావారికి ఒక ప్రయివేటు సంస్థలో ఉద్యోగం. అప్పుడప్పుడు కేంపులు వెళుతుంటారు. అలాగే ఈసారి హైదరాబాదుకి ఒక వారం కేంపు వేశారు. నేను ఎప్పుడూ హైదరాబాదు చూసి ఉండలేదని కూడా తీసుకొచ్చారు. రైల్వేస్టేషన్‌లో దిగి కొంత దూరం నడిచి వచ్చాము. అక్కడ నన్ను రోడ్డు మీద ఉంచి, సమీపంలో లాడ్జి ఏదన్నా ఉందేమో చూసి వస్తానని వెళ్ళారు. ఆయనటు వెళ్ళగానే ఒక ఆటో వచ్చి నా పక్కన ఆగింది. అందులో యిద్దరు దుండగులు దిగి నా నోరు మూసి, కన్నుమూసి తెరిచే లోపల ఆటోలో వేసి తీసుకొచ్చేశారు. ఎక్కడెక్కడో తిప్పి ఈ సమీపంలోనే జన సంచారం లేని చీకటి ప్రదేశంలో ఆపారు. ఆటోవాడికి డబ్బులిచ్చి వెళ్ళిపొమ్మన్నారు. అయితే వాడు చార్జీ సరిపోలేదని పేచీ పెట్టాడు. వీళ్ళు వాడితో గొడవకి దిగారు. అదే సమయంలో నేను



పరుగెత్తి వచ్చేశాను. వాళ్ళు నన్ను చూసి వెంటపడ్డారు. కాస్త సందు తిరిగేసరికి మీరు కనిపించారు. ధైర్యం తెచ్చుకుని శక్తికొద్దీ పరుగెత్తి వచ్చేశాను'' అని చెప్పి ముగించి ఊపిరి పీల్చుకుంది.

ప్రభాకర్ అంతా విని, ''మీరు యిక్కడికి రావడం చూశారు కాబట్టే యిక వెళ్ళిపోయుంటారులెండి'' అన్నాడు ధీమాగా.

ఆమె ఆ మాటకి భయపడుతూ, ''వాళ్ళు పరమ దుర్మార్గుల్లా ఉన్నారు. అంత తేలిగ్గా విడిచి వెళతారనుకోను. ఇక్కడెక్కడో ఉండే ఉంటారు'' అంది.

''సరే! నేను బయటికెళ్ళి చూసొస్తానుండండి'' అని వెళ్ళాడు. వెంటనే తిరిగొచ్చి, ''నిజమే ఎదురుగా చీకట్లో యిద్దరు నిల్చుని ఉన్నారు. వారేనేమో!'' అన్నాడు.

ప్రభాకర్ ఆలోచనలో పడ్డాడు. ఇప్పుడేం చేయాలి. యింత రాత్రివేళ ఎక్కడికి తీసికెళ్ళాలి అనుకుని, ''మీ ఆయన ఎక్కడ ఉంచి వెళ్ళారో చెప్పగలరా?'' అని అడిగితే,

''అబ్బే నాకు కొత్త, పైగా రాత్రివేళ, ఏమీ అర్థం కాలేదు'' అంది.

''పోనీ అతని వద్ద సెల్ ఫోనుందా?'' మళ్ళీ అడిగాడు.

''లేదండీ'' అంది నిస్సహాయంగా.

ఏం చెయ్యాలో తోచలేదు. పోనీ పోలీసు స్టేషనుకి తీసుకెళదామంటే ఏ ఆధారం లేకుండా వాళ్ళు మాత్రం ఏం చేస్తారు. అయినా యింత రాత్రివేళ పోలీసు స్టేషనుకెళ్ళడం అంత మంచిది కాదేమో! ఇక లాభం లేదనుకుని ''ఏమండీ! యిప్పుడేం చెయ్యలేము. రేపు ఎలాగూ ఆదివారం గనుక, ఎలాగైనా మీ ఆయన్ని వెదికి పట్టుకుందాం. బెంగపడకుండా వెళ్ళి లోపలి గదిలో పడుకోండి. నేను ఈ సోఫాలో పడుకుంటాను'' అని లోపలికెళ్ళి దిండూ, దుప్పటీ తెచ్చుకున్నాడు.

అంతకంటే గత్యంతరం లేదని ఆమె కూడా సైలెంట్‌గా లోపలికెళ్ళి తలుపేసుకుంది.

ప్రభాకర్ సోఫాలో పడుకున్నాడు గానీ, ఏవేవో ఆలోచనలు. ఎన్నో సందేహాలు. 'ఈమె చెప్పేదంతా నిజమేనా, లేక ఇదో రకం చీటింగా! ఎన్నో సినిమాల్లో చూశాం. కథల్లో చదివాం. బ్లాక్‌మెయిల్ చేయడం కూడా విన్నాం. కానీ మనిషి చూస్తే అలా అన్పించడం లేదు. ఒకవేళ అలాంటిదే అయితే మన దగ్గరా పప్పులేం ఉండకవులే' అనుకొని సోఫాలో-పడుకుని దుప్పటి ముసుగేసేశాడు.

అర్ధరాత్రి, అంతా నిశ్శబ్దంగా వుంది. అంతలో ఆమె పడుకున్న గది తలుపు తెరిచిన శబ్దం. ఆ తరువాత మెత్తటి అడుగుల చప్పుడుతో పాటు కాలి మట్టెల సవ్వడి సోఫా దగ్గరకొచ్చి ఆగింది.

ఆమె సోఫాపైకి ఒంగి ముఖం మీది దుప్పటి తొలగించింది. అప్పటిదాకా నిశ్శబ్దంగా వింటున్న ప్రభాకర్ కళ్ళు తెరిచాడు. అంతే, ఎదురుగా ఒంగి ఉన్న భంగిమలో ఉన్న శిల్పంలా కన్పించింది. ఆమె వేసుకున్న లోనెక్ జాకెట్ లోంచి పొందికగా బోర్లించి ఉన్నట్టు గుండ్రని ఎత్తులు, వాటి మధ్య నుండి, ఏ దూర తీరాలకో సాగిపోతున్న రాదారిబాట లాంటి సందు కంటబడింది. రెప్పవెయ్యకుండా అలాగే చూస్తున్నాడు.

అందమైన రూపం. దానికి అనుకూలమైన అవయవ సంపద. మగాడికి మత్తెక్కించగల సౌందర్యం చూస్తూ ఆనందంగా ఆస్వాదిస్తున్నాడు ప్రభాకర్. అంతలో ''ఏమండీ!'' అని పిలిచేసరికి గతుక్కుమన్నాడు.

వెంటనే తేరుకుని ''ఏమిటి?'' అన్నాడు కంగారుగా.

''నేను ఒక్కదాన్నే ఉంటే గదిలో భయంగా ఉందండీ'' అంటూ నేల చూపులు చూస్తోంది.

''నేను యిక్కడే ఉన్నాను గదా..మరేం భయం లేదు వెళ్ళి పడుకోండి'' అన్నాడు. దానికి అలాగే అన్నట్టు తలాడించి వెళ్ళడానికన్నట్టు, ఒకడుగు వేసి, జారిపడిపోతూ అతని మీద పడిపోయింది. అమాంతం మీద పడిపోతుంటే, తనకు దెబ్బ తగలకుండా ఒడుపుగా రెండు చేతుల్లో ఆమెను పట్టుకున్నాడు. ఆమె కూడా అతన్ని అంటుకుపోయి కౌగిలిలో యిరుక్కుపోయింది.

తనూహించింది కొంత నిజమే అనుకున్నాడు ప్రభాకర్. అయినా అర్ధరాత్రి. అందమైన అమ్మాయి. ఏకాంత సమయం... అన్నీ కలిసొచ్చాయి. కానీ మనసులో ఒక పక్క అపరాధ భావం కలిగినా 'వనిత తనంత తానై' అన్నట్టు, యింతటి అవకాశం ఏ మగాడు ఒదులుకోడు అసమర్థుడైతే తప్ప. అంతే బిగి కౌగిలిలో బంధించేశాడు.

ఆమె అతన్ని వారించలేదు. పైగా అతని చేష్టలకు సహకరించసాగింది. ఇద్దరూ పెళ్ళయిన వారు. అనుభవం గలవారు. వాత్సాయనుడి కామసూ

## కామెడీ కష్టాలు


**తారలు ఎప్పుడు ఎలాంటి చిత్రాల్లో నటిస్తారో ఎవ్వరికీ తెలీదు. ఇప్పుడు కామెడీ సినిమాలో నటిస్తూ తన అనుభవాల్ని చెప్పుకొస్తోంది సెలీనాజైట్లీ. ఇప్పుడామె 'టామ్ డిక్ అండ్ హారీ' చిత్రంలో నటిస్తోంది. కామెడీ సినిమాలో నటించడం కొంచెం కష్టమే అంటోంది సెలీనా. షూటింగ్ గ్యాప్‌లో కాఫీ తాగాలనిపించి ఆమె అడిగితే డైరెక్టర్ దీపక్ తిజోరి 'మూడ్ ఆఫ్ అవుతుంది, వద్దు' అని చెప్పాడట. ఎందుకొచ్చిన కామెడీ సినిమారా బాబూ! అనుకుందిట సెలీనా.**



త్రాలు, సతీపతుల కుతూహల రహస్యాలు, ఏ సలహాలూ- సంప్రదింపులూ అక్కరలేదు. స్వానుభవంతో సాధించిన వాళ్లే- అందుకే ఒకరికొకరు ప్రత్యర్థుల్లా విజృంభించారు: పరిసరాలు మర్చిపోయి పరవశించిపోయారు. మైకం కమ్మి మధురానుభూతుల్లో తేలిపోతున్నారు.

ప్రభాకర్ ఆనందానికి అవధులు లేవు. జీవితంలో ఇంత సంతోషం ఎప్పుడూ అనుభవించలేదనుకుంటున్నాడు. మనసు గాలిలో తేలిపోతోంది. అంతలో 'ధడాలు' మనే శబ్దంతో ఉలిక్కిపడి కళ్ళు తెరిచాడు. అప్పుడే ఆమె తలుపు తెరుచుకొని బైటికొస్తోంది. అయోమయంగా చుట్టూ చూశాడు. అప్పటికే బాగా తెల్లారిపోయింది. ఆమె కూడా ముఖం కడుక్కొని ఉంది!

ఇదంతా కల అని అర్థమై ప్రభాకర్ సిగ్గుపడిపోయాడు. ఆశ్రయం కోరివచ్చిన అబల విషయంలో కలలోనైనా అలా జరగకూడదు అని పశ్చాత్తాపపడి, ముఖం కడుక్కోడానికి లోపలికెళ్ళిపోయాడు.



## సొట్టబుగ్గల సొగసులు

కొంతమంది తారలకి కొన్ని ప్లస్‌పాయింట్స్ ఉంటాయి. సొట్టబుగ్గలే తనకందం అంటున్న ప్రీతీ జింతా ఈమధ్య ఔట్‌డోర్ షూటింగ్ కోసం న్యూయార్క్ వెళ్లింది. 'అల్విదా నా కెహనా' చిత్రం విదేశాల్లో శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న సంగతి విదితమే కదా. మరో అందాలభామ రాణీ ముఖర్జీతో కలిసి నటిస్తున్న ప్రీతీజింతా అక్కడి వాతావరణంతో ఎంతోహేపీగా ఫీలయ్యిందిట.

తరువాత ఆమె సోఫాలో కూర్చుని, జాకెట్ లోపల దాచి ఉంచిన సెల్‌ఫోన్ తీసి ఎవరితోనో సీక్రెట్‌గా మాట్లాడి, ప్రభాకర్ వచ్చేలోపల మళ్ళీ దాచేసింది. తరువాత ప్రభాకర్ వచ్చి కుర్చీలో కూర్చున్నాడు.

అంతలోనే వీధిలోకి చూసి ''అదిగో ఆయన నన్ను వెతుక్కుంటూ వస్తున్నారు'' అని రోడ్డు మీద వెళ్తున్న అతన్ని చూపించింది. ఆనందంతో యిద్దరూ ద్వారం దగ్గర కెళ్ళారు. ప్రభాకర్ చప్పట్లు చరిచాడు. అది విని ఆయన ఇటు చూసి, గబగబా వచ్చాడు.

దగ్గరకు రాగానే ప్రభాకర్ ఆనందంగా ''మిమ్మల్ని ఎలా పట్టుకోవాలా అని ఆందోళన పడుతుంటే, అదృష్టంకొద్దీ మీరే వచ్చేశారు. ఎలాగైతేనేం మీ యిద్దరు కలుసుకున్నందుకు చాలా సంతోషంగా ఉంది'' అన్నాడు అతన్ని లోనికి ఆహ్వానిస్తూ.

ముగ్గురూ లోపలికొచ్చి కూర్చున్నారు. జరిగిన సంఘటన పూసగుచ్చినట్టు అతనికి వివరించారు. అతడు అంతా విని ప్రభాకర్‌ని అభినందిస్తూ, ''ఇలా ఆపదల్లో చిక్కుకున్న ఆడపడుచులను ఆదుకునే మీవంటి ఆపద్బాంధవులుండటం చాలా సంతోషం- కాని, రాత్రి సికింద్రాబాదులో, పది నిమిషాల్లో నేనొచ్చేసరికి- కిడ్నాప్ అవడం. చిక్కడపల్లిలో వాళ్ళ నుండి తప్పించుకుని, మీ యింటికి చేరడం, కాలనీలో యిన్ని యిళ్ళుండగా, ఒంటరిగా ఉన్న మీ యింట్లో రాత్రంతా ఉండడం, ఇదేదో సినిమా కథలాగా బాగానే ఉంది. కానీ అంత బాగా కుదిరినట్టులేదు'' అనేసరికి యిద్దరూ ఖంగుతిన్నారు.

ప్రభాకర్‌కి మతిపోయినంత పనయింది. ఏదో ఉపకారానికి పోతే అపకారమెదురైనట్టుగా ఉంది. అనుకొని ''ఏమండీ.. ఇదంతా కాకతాళీయంగా జరిగిందే. మీరేదో అపార్థం చేసుకుని మాట్లాడుతున్నారు'' అన్నాడు కాస్త సీరియస్‌గా.


ఆయన కూడా అంతే సీరియస్‌గా ''అపార్థం కాదు.. బాగా అర్థం చేసుకునే అంటున్నాను. నా స్థానంలో మీరున్నా అలాగే అంటారు'' అన్నాడు.

ఆ మాటకి ప్రభాకర్‌కి ఒళ్ళు మండింది. ''చూడు మిస్టర్! ఆపదలో నున్న ఒక ఆడపిల్లను ఆదుకున్నందుకు కృతజ్ఞత లేకపోగా, పైగా అనుమానించి, అవమానిస్తున్నారు. మీలాంటి అనుమానం భర్త ఈమెకు దొరకటం దురదృష్టం. దీనిబట్టి చూస్తే మీ భార్యమీద మీకు నమ్మకం లేదు'' అన్నాడు ప్రభాకర్ ఆవేశంగా.

ఆ మాటకు ఆయన పగలబడి నవ్వి ''శభాష్! నమ్మకం గురించి మీరు మాట్లాడటం విచిత్రంగా ఉంది. ఎందుకంటే ఆరు నెలల క్రిందట యిలాగే చెల్లిగా అభిమానించే వ్యక్తి, మీరు లేనప్పుడు, అదీ పట్టపగలు యింటికి వస్తే, అత్యంత హేయంగా అభాండాలు వేసి, ఏ పాపం యెరుగని ఇల్లాలిని యింటినించి తరిమేశారు.

ఇప్పుడు ఏ పరిచయమూ లేని మీరు, ఒక రాత్రంతా ఇంటిలో ఉంటే మేము నమ్మాలి. మరి ఆనాడు ఈ 'నమ్మకం' ఏమైంది?'' అని అతడు నిలదీసేసరికి ప్రభాకర్ తెల్లబోయాడు.

తరువాత తేరుకుని ''ఇదంతా మీకెలా తెలుసు. అసలు ఎవరు మీరు? ఏమిటీ నాటకం?'' అంటూ ఆవేశంగా అడిగాడు.



అతడు ప్రశాంతంగా ప్రభాకర్‌ని వారించి ''మేమెవరమో వివరంగా చెప్తాను. ఆవేశం తగ్గించుకుని సావధానంగా వినండి'' అని చెప్పసాగాడు.

ప్రభాకర్ మౌనంగా వింటున్నాడు. ''నా పేరు సుధాకర్. నా మిత్రుడు శేఖర్, మీ భార్య ఉమారాణి, నా భార్య సురేఖ.. నలుగురమూ ఒకే కాలేజీలో చదువుకున్నాము. మంచి స్నేహితులము''

''శేఖర్‌కి ఉమారాణి అంత చెల్లి ఉండేది. చెల్లిపై అతనికి చాలా ప్రేమ. అయితే అర్థాంతరంగా ఆమె ఒక ఏక్సిడెంట్లో చనిపోయింది. అప్పటి నుండి ఉమారాణిని సొంత చెల్లిగా చూసుకునేవాడు. కాలేజీలో కూడా అంతా అలాగనే అనుకునేవారు. శేఖరుకి భయపడి, ఆమెవైపు కన్నెత్తి చూడటానికి భయపడేవారు! సురేఖ, నేను ప్రేమించుకున్నాం. తరువాత పెళ్ళి చేసుకున్నాం. శేఖర్‌కి కూడా పెద్దలు కుదిర్చిన పెళ్ళయింది. ఇదిగో! ఈమే శేఖర్ భార్య. పేరు జయలక్ష్మి'' అనేసరికి ఆశ్చర్యంగా చూశాడామెని. జయ మౌనంగా తలూపింది.

''చెల్లి బ్రతుకు చక్కదిద్దడానికి, భార్యను ఇలా ఒంటరిగా పంపించడానికి సాహసించాడంటే చెల్లిమీద అతడి కెంత ప్రేమో ఆలోచించండి.

అయితే మేము కొన్ని అనివార్య కారణాల వల్ల మీ పెళ్ళికి రాలేకపోయినందువల్ల, మనకు పరిచయం లేకపోవడం కూడా యీ అనర్థానికి కారణం కావచ్చు. శేఖర్ ఉద్యోగ రీత్యా భార్యతో బెంగుళూరులో ఉంటాడు. ఒకసారి హైదరాబాదు కేంపు వచ్చినప్పుడు, చాలా రోజులుగా ఉమని చూడలేదు. పైగా పెళ్ళికి కూడా రాలేదని తప్పనిసరిగా చూడటానికి వచ్చాడు. అర్జంటు పనుల వల్ల మీరు వచ్చేవరకు ఉండకుండా వెళ్ళిపోయాడు. దానికి మీరు అపార్థం చేసుకుని ఆమెను ఇంటి నించి పంపించేశారు. మీ కోపం తగ్గిం తరువాత వచ్చి తీసుకెళతారని ఎదురుచూస్తూ, ఆరోగ్యం బాగా లేక వచ్చానని యింట్లో చెబుతూ వచ్చింది. మీరు ఎంతకీ రాకపోయేసరికి మాకు తెలియజేసింది. మేము ఆలోచించి పెద్దలకు తెలియకుండా ఈ సమస్య చక్కబెట్టాలని, మీ సందేహం నివృత్తి చేయడానికి ఈ పథకం వేశాం. మేం నలుగురం నిన్న సాయంకాలమే వచ్చి, ప్రక్క లైనులో లాడ్జీ తీసుకుని చక్కగా ప్లాను వేసి ఈమెను పంపించాము. ఇక రోడ్డుమీద కాపుకాసింది మేమే. రాత్రి పడుకొనే ముందు ఈమె ఫోన్ చేశాక మేం లాడ్జికి వెళ్ళాము.

మళ్ళీ యిప్పుడు ఫోన్ చేయగానే నేను వచ్చాను'' అని ముగించి ఊపిరి పీల్చుకున్నాడు.

అప్పటికి అంతా అర్థం చేసుకున్న ప్రభాకర్ పశ్చాత్తాపంతో లేచి వెళ్ళి సుధాకర్ చేతులు పట్టుకుని ''నేను చాలా పొరపాటు చేశాను నన్ను మన్నించండి'' అన్నాడు.


''ఎంత మాట! మీరు నిజం తెల్సుకున్నారు. సంతోషం'' అంటూ అతన్ని వారించాడు.

అప్పటికే జయ ఫోన్ చేయగా- శేఖర్, సురేఖ, ఉమ ముగ్గురూ చేరుకున్నారు. ప్రభాకర్ ఆత్రంగా వెళ్ళి ఉమను క్షమించమని ప్రాధేయపడ్డాడు. ఆమె కళ్ళనీళ్ళ పర్యంతమై అతని గుండెలపై వాలిపోయింది.

శేఖర్, ప్రభాకర్‌ని కౌగలించుకొని ''సీతను రావణాసురుడు పది నెలలు చెరలో ఉంచగా, రాముడు తెచ్చి ఏలుకున్నాడు. అది ఆమెపై గల నమ్మకంతోనే. అందుకే ఆ రాముడు మనకు ఆదర్శదైవం. కానీ ఆడది పది నిమిషాలు పక్కింటికెళ్తే చాలు అనుమానించేవాళ్ళున్నారు. భార్యాభర్తల మధ్య ముఖ్యంగా ఉండాల్సింది 'నమ్మకం'. అప్పుడే ఆ సంసారం స్వర్గమవుతుంది'' అనగానే అందరూ ఒప్పుకున్నారు.

జయ సాహసానికి, నటనకి మెచ్చుకున్నారు. అందరిలో ఆనందం వెల్లివిరిసింది.

☆




## షాపింగ్‌లో ఈషా

**తారల విదేశాలకి వెళితే విచ్చలవిడిగా ఖర్చు చేస్తారు. దొరికిందల్లా కొనేసి తమ బ్యాగ్‌ల్ని ముంచేశారట. ఈమధ్య బ్యాంకాక్ వెళ్లిన ఈషాడియోల్ షాపింగ్ కోసం ఎక్కువ టైం కేటాయించిందిట. ఈమెతో పాటూ అక్కడికెళ్లిన అమృతారావ్ కూడా తానేమీ తక్కువ తినలేదంటూ ఈమెకి పోటీగా సన్‌గ్లాసెస్, ఇష్టమైన డ్రెస్‌లు కొనుకుని ఆమె కూడా తన సరంజామాని పెంచేసుకుందిట. ఇద్దరు భామలు తమ షాపింగ్ మేనియాతో విదేశాల్లో తమ సత్తాని చాటుకున్నట్టున్నారు.**

